ప్రజాపాలన దినోత్సవం

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించారు. బీజేపీ నాయకులు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బూర్గుపల్లిలోని పార్టీ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించారు. అక్కడక్కడ రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట గ్రామ పత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీతోపాటు ప్రతిజ్ఞ చేయించారు.


చొప్పదండి: క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


చొప్పదండి: జెండా ఎగురవేస్తున్న ఏఎంసీ చైర్మన్ మహేశ్


గంగాధర: జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


రామడుగు: ఎంపీడీవో ఆఫీస్ వద్ద ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్


హుజూరాబాద్: జెండా వందనం చేస్తున్న ప్రణవ్, నాయకులు


ఇల్లందకుంట: జాతీయగీతం ఆలపిస్తున్న బీజేపీ నాయకులు


శంకరపట్నం: జెండావందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిగురుమామిడి: బొమ్మనపల్లిలో కార్యదర్శి నాగరాజు


మానకొండూర్‌లో తహసీల్దార్ విజయ్‌కుమార్


సైదాపూర్: జెండా ఎగురవేస్తున్న చైర్మన్ వెంకటరెడ్డి


కేశవపట్నంలో విశ్వకర్మ జయంతి


మానకొండూర్‌లో..

ఘనంగా విశ్వకర్మ జయంతి

చొప్పదండి: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి, రమాసమేత సత్యనారాయణస్వామి, భక్తాంజనేయస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. హరిహర క్షేత్రం భక్తులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్రసస్వామి ఆలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామడుగులో బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరీ, ఏపీవో రాధ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసాచారి, ఆలయ కమిటీ చైర్మన్ వడ్లూరి రాజేందర్ చారి, ప్రతినిధులు శెకల్ల రాజేశ్‌చారి, కిషన్‌చారి, లక్ష్మీరాజం, శంకరాచారి, కుమారస్వామి, రాజు, వీరయ్య, వెంకన్న, తిరుపతి పాల్గొన్నారు.

మానకొండూర్: మానకొండూర్, చెంజర్ల గ్రామంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఎగురవేసి విశ్వకర్మచిత్ర పటానికి పూల మాలలు వేశారు. కార్యక్రమంలో రంగు భాస్కరాచారి. శంకరాచారి, పూసాలసాయి. బలరాం, ఆంజనేయులు, రాజిరెడ్డి, ఎదులాపురం మహేశ్, భాస్కరాచారి, చరణ్‌తేజ్, ఎదులాపూర్ నాగరాజు, దేవేంద్రయ్య, కందుకూరి రమణాచారి, తాటికొండ రాజయ్య, గడ్డి గణేశ్, గొల్లన కొంరయ్య పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. శంకరపట్నం మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి హోమం, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటికొండ సదానందం, కృష్ణ, శ్రీనివాస్, ప్రసాద్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


రామడుగు: శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..


చొప్పదండి: పూజలు చేస్తున్న సంఘం సభ్యులు

చేనేత కార్మికులను ఇబ్బంది పెట్టొద్దు

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర: చేనేత కార్మికులను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఇబ్బంది పెడితే ఊరుకోబోమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని గర్శకుర్తిలో ఇటీవల అధికారులు దాడి చేసిన పవర్‌లూమ్స్‌ను బుధవారం పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులను గ్రామంలోకి అనుమతించొద్దన్నారు. చేనేత జౌళిశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజరామయ్యర్‌తో ఫోన్లో మాట్లాడి చేనేత కార్మికులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని సూచించారు. కేసులు ఎత్తి వేయించి సీజ్‌చేసిన పవర్‌లూమ్స్ తిరిగి తెరిపిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.


చీరను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చేనేత కార్మికులపై కేసులు ఎత్తివేత

చేనేత కార్మికులపై విజిలెన్స్ అధికారులు పెట్టిన కేసులు ఎత్తి వేయడంతో పాటు సీజ్ చేసిన పవర్ లూమ్స్‌ను పునరుద్ధరించారు. చేనేత పరిశ్రమపై ఇటీవల విజిలెన్స్ అధికారులు దాడిచేసి నిబంధనలకు విరుద్ధంగా చీరలు తయారు చేస్తున్నారని కార్మికులపై కేసులు నమోదు చేయడంతో పాటు పవర్‌లూమ్స్ సీజ్ చేశారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కార్మికులు సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే చేనేత జౌళిశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజారామయ్యర్‌తో మాట్లాడి కేసులు ఎత్తి వేయాలని కోరారు. సాయంత్రం కేసులు ఎత్తి వేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. కేసులు ఎత్తి వేయడంతో పాటు సీజ్‌చేసిన పవర్‌లూమ్స్‌ను పునరుద్ధరించడంతో కార్మికులు, యజమానులు సంతోషం వ్యక్తం చేశారు.

చెక్కు అందజేత

గ్రామంలో తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు ప్రభుత్వం తరుపున మంజూరు చేయించిన రూ.యాభై వేల చెక్కును తహసీల్దార్ రజితతో కలిసి అందజేశారు. గ్రామానికి చెందిన కొట్టపల్లి స్రవంతి క్యాన్సర్‌తో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్థికంగా అండగా నిలిచారు. వెంట ఎంపీడీవో రాము, తిరుమల్‌రావు, వేముల భాస్కర్, తోట కరుణాకర్, పురమల్ల మనోహర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చయ్య, నాయకులు రామిడి రాజిరెడ్డి, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, పడాల రాజయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, చిప్ప చక్రపాణి, కరుణాకర్, మల్లేశం పాల్గొన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు పరిహారం ఇప్పిస్తానని మండలంలోని చర్లపల్లి(ఎన్) గ్రామస్తులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పలువురు గ్రామస్తులు మధురానగర్‌లోని ప్రజాకార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు.

క్లుప్తంగా

స్వచ్ఛతాహీ సేవా ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్, ఎస్ఐ, తదితరులు

జమ్మికుంట: పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అధ్యక్షతన బుధవారం స్వచ్ఛతాహీ సేవా ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి


మాట్లాడుతున్న మనోహర్

రామడుగు: ప్రతి విద్యార్థి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ తెలిపారు. మండలంలోని వెలిచాల గ్రామంలో బుధవారం కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగారావు, సామాజిక సేవా ప్రతినిధులు కల్లెపల్లి పర్శారాం, బండపెల్లి శ్రీకృష్ణ, వెంకటరమణ, నర్సయ్య, ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న స్నేహితులు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987–88 పదో తరగతి విద్యార్థులు తోటి స్నేహితుడికి ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన చనుమల్ల ప్రసాద్ కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మిత్రులు రూ.35500 జమచేసి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందుల శ్రీనివాస్‌రెడ్డి, గంగిశెట్టి రవీందర్, జెల్ల రాంబాబు, పాల కిషన్, ప్రతాప సతీష్, శ్రీనివాస్, రమేష్‌లు ఉన్నారు.

విత్తనోత్పత్తిపై క్షేత్ర సందర్శన


ఇల్లందకుంట: పంటను పరిశీలిస్తున్న కేవీకే అధికారులు


రామడుగు: దేశరాజ్‌పల్లిలో...

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం–రైతన్నకు ఆపన్న హస్తం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రాంప్రసాద్, ఉషారాణి, ఉమారాణి మాట్లాడుతూ.. విత్తనోత్పత్తిని ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి గ్రామంలో రైతు పంట పొలం నుంచి మంచి విత్తనాలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వరి పొలాన్ని పరిశీలించారు. పంటలోని బెరుకులను తీసివేయాలని సూచించారు. ఆకు ముడత నివారణకు సూచించిన మందులు పిచికారీ చేయాలన్నారు. ఏఈవో రమేష్, రైతులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంగాధర: నాణ్యమైన విత్తన ఉత్పత్తికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు బుధవారం మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల గ్రామాలలో క్షేత్ర సందర్శన చేసి అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనం –రైతన్నకు ఆపన్నహస్తం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోనే విత్తనోత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన విత్తనాలను సరఫరా చేసి గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమ చేపట్టింది. కురిక్యాల, ఉప్పరమల్యాల గ్రామాలలో వరపంటను పరిశీలించారు. బెరుకులను తొలిగించి, ఆకుముడుత నివారణకు మందులు పిచికారీ చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు బి.రాంప్రసాద్, ఉషారాణి,ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, విస్తరణ అధికారి వెంకటస్వామి రైతులు పాల్గొన్నారు.


గంగాధరలో..

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం

ఇల్లందకుంట: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన పంటలను ఉత్పత్తి చేయవచ్చని కేవీకే శాస్త్రవేత్త విజయ్ తెలిపారు. బుధవారం మండలంలోని కనగర్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో మాట్లాడారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతు క్షేత్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు విరివిగా వాడితే భూసారం దెబ్బతినడమే కాకుండా ఆహార ఉత్పత్తులు విషమంగా తయారవుతాయని, దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. ఈప్రకృతి వ్యవసాయం కింద జీవామృతం తయారు చేసుకోవాలని అధికారులు సూచనలు చేశారు. ఏఈఓ సంపత్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బుధవారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంతోపాటు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఆలయాల్లో పూజలతోపాటు మానసిక దివ్యాంగుల పాఠశాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.


మానకొండూర్‌లో యువకుల రక్తదానం

దయాగుణం కలిగి ఉండాలి

మానకొండూర్: ప్రతీ ఒక్కరు దయాగుణం కలిగి ఉండాలని జమాతే ఇస్లామీ హింద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ. అమ్జద్‌ఖాన్, జేఐహెచ్ సభ్యులు అబ్దుల్‌మోహిద్ అన్నారు. మండల కేంద్రంలో మహాప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లం) విశ్వ కారుణ్యమూర్తి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇస్లాం ధర్మంలోని బోధనలు, ప్రవక్త దయ, కరుణ, నీతి, నిజాయితీ, వాగ్దానాలను గౌరవించడం, అన్యాయం, అశ్లీలత నివారించడం గూర్చి వివరించారు. ప్రవక్త జీవితంలోని ఘటనలు తెలియజేశారు. జమేతి ఇస్లామీ యావత్ కరీంనగర్ జిల్లా ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా ప్రవక్త జీవిత చరిత్రను తెలియజేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. దేవుని దగ్గర నిజాయితీ, అవినీతిపరులు అనే రెండు వర్గాలుంటాయని, మనం ఏవర్గానికి చెందిన వారమో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18,19,20, తేదీల్లో కరీంనగర్ సర్కస్ గ్రౌండ్లో సభ చేపట్టనున్నామని, మానకొండూర్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ హాజరై ప్రవక్త జీవిత చరిత్ర తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎండీ. అబ్దుల్ మోహిద్ హమిద్, ముజితాబాఖాన్, ఎండీ జబ్బర్ ఖాన్, ఎండీ గౌస్ ఖాన్, సయ్యద్ పాషాబాయ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అమ్జద్ ఖాన్

పుస్తకం ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతీయ సాహిత్యంలో పర్యావరణ తత్వాలు అనే పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ డా.రమేశ్ మాట్లాడుతూ సాహిత్యంలో పర్యావరణం అనే పుస్తకం యువ పరిశోధకులు, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదెల్‌కుమార్, అధ్యాపకులు రాజేంద్రం, గణేశ్, శ్యామల, ఉమాకిరణ్, కిరణ్, సుష్మ, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ


పతకాలతో విద్యార్థులు

చొప్పదండి: రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో చొప్పదండికి చెందిన విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించి పలు పతకాలు సాధించారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో చొప్పదండి విద్యార్థులు ఆరు గోల్డ్, సిల్వర్, 8 కాంస్య పతకాలు సాధించడమే కాకుండా నవంబర్‌లో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు మన్విత్, స్నికిత, హీథి పవార్, అంజలి, రమ్య, హైమావతిని జిల్లా తైక్వాండో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీగాధ సంతోశ్, అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీహరి, సంతోశ్, సతీశ్, రాజేందర్, కిరణ్, లహరి, శ్రీజ అభినందించారు.

క్షీరాభిషేకం

చొప్పదండి: ఆర్నకొండ నుంచి మల్యాల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, మునిగాల చందు, పురం రాజేశం, కొట్టి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



హుజూరాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బుధవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని, పండుగను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టనుందన్నారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ


కాగడాల ప్రదర్శన చేస్తున్న సీపీఎం శ్రేణులు

కరీంనగర్: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్ర జెండా నాయకత్వంలో దున్నేవానికి భూమి కావాలని, తెలంగాణ సాయుధ రైతాంగ వీరోచిత పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ అని, ఈ పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ మతం రంగు పులుముతూ హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విమర్శించారు. బుధవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బస్టాండ్ నుంచి అనభేరి ప్రభాకర్‌రావు విగ్రహం వరకు అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అనభేరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీజేపీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటరెడ్డి, ముకుందరెడ్డి, సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, సంపత్, ఇ.రమేశ్, నాయకులు శ్రీకాంత్, సురేశ్, రాజు, శ్రీనివాస్, అజయ్, శ్రీనివాస్, మల్లయ్య, వినయ్, ఇస్మాక్, మోహన్‌నాయక్, బోగేశ్, నరేశ్, డి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జమ్మికుంట: పట్టణంలోని మారుతినగర్‌లో పేకాటస్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఐదుగురిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా ముగ్గురు పరారయ్యారని, వెయ్యి రూపాయలు, రెండు సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని టౌన్ సీఐ రామకృష్ణ తెలిపారు.

అవగాహన

గంగాధర: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు పోషణ్, ప్రీస్కూల్‌పై మూడు రోజులుగా నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. సీడీపీవో నరసింగారాణి, సూపర్‌వైజర్ సుధ, రేణుక, పోషణ్ అభియాన్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.